



# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 194

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శుక్రవారం | 12 సెప్టెంబర్ | 2025 | పేజీలు : 12


HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




## బీసీలకు రాజ్యాధికారంతోనే

# సామాజిక తెలంగాణ సాధ్యం

### తెలంగాణా రాజకీయాలకు సరికొత్త దారి చూపిస్తోన్న కవిత ప్రస్థానం



తెలంగాణ రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. ఇది ఈ రాష్ట్రానికి మేలి మలుపే అవుతుందంటున్నారు రాజకీయ పండితులు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణా ..సామాజిక తెలంగాణా కాకపోతే తెచ్చుకుని ఏం లాభం? అని ప్రశ్నిస్తున్నారు రాష్ట్ర రాజకీయాల్లో సునామీ సృష్టించిన తెలంగాణ జాగృతి నాయకురాలు కల్వకుంట్ల కవిత. ఆమె వేస్తోన్న ఒక్కో అడుగు సబ్బండ వర్ణాలకు మేలు చేసే దిశగానే పడుతోందంటున్నారు విశ్లేషకులు. సామాజిక తెలంగాణా కావాలంటే ఏం చేయాలి? తెలంగాణా సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలకు రాజ్యాధికారం వస్తేనే సామాజిక తెలంగాణా అనేది సాధ్యమవుతుందన్నది నిర్వివాదాంశం. దశాబ్దానికి పైగా కల్వకుంట్ల కవిత చేస్తోన్న డిమాండ్ కూడా ఇదే. బీసీలతో పాటు సబ్బండ వర్ణాలను భుజాలకెత్తుకుని ముందుకు సాగాలని అనుకోవడమే బి.ఆర్.ఎస్. లో కల్వకుంట్లకు కొందరు శత్రువులను తయారు చేసిందని వారు అభిప్రాయ పడుతున్నారు. ఆ శత్రువులే కవితను పార్టీ నుండి సస్పెండ్ చేయించే వరకు వెళ్లారన్నది వారి వాదన.









# ఇంతకీ కవిత చేసిన తప్పేంటి?

# ఎందుకు ఆమెను సస్పెండ్ చేశారు?

బి.ఆర్. అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి సంఘ సంస్కర్తలు మేధావులు దశాబ్ధాల క్రితమే చూపించిన వెలుగు బాటను అణగారిన వర్గాలకు అందుబాటులోకి తేవాలని కల్వ కుంట్ల కవిత భావించారు. ఆ దిశగాఅడుగులు వేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని ఆమె నినదించారు. నినదించి ఊరుకోలేదు. అందుకోసం నిరంతర పోరాటం చేస్తూనే ఉన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం రైల్ రోకో నిర్వహించారు. నిరాహరా దీక్ష చేశారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం తేల్చే వరకు తెలంగాణాలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని పట్టుబట్టారు. ఢిల్లీ నుంచే ఈ మేరకు పిలుపు నిచ్చారు. బీసీలకోసం విప్లవ శంఖం పూరించారు. బహుజనుల పక్షానే నిలబడాలని ఉమ్మడి ఏపీలోనే నిశ్చయించుకున్న కవిత నాటి అసెంబ్లీ ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాన్ని పెట్టాలన్న డిమాండ్ తో 72 గంటల పాటు నిరాహాదర దీక్ష చేశారు. బీసీ హక్కుల సాధన కోసం బీసీ మేధావులు, నేతలతో పదికి పైగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. బీసీ నేతల ఆలోచనలను అభిప్రాయాలను సేకరించారు. ఈ అంశంపై తెలంగాణ జాగృతి పరంగా ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపైనా కూలంకషంగా చర్చించారు. బీసీల తరపున కవిత ఇలా దూసుకుపోవడం బి.ఆర్.ఎస్. పార్టీలో కొందరు అగ్రకుల నేతలకు ఏ మాత్రం నచ్చలేదని అంటారు. కవితను ఇలాగే వదిలేస్తే బి.ఆర్.ఎస్. పార్టీలోనూ ప్రభుత్వంలోనూ పదవులన్నీ బీసీలే తన్నుకుపోతారని కూడా ఆ నేతలు కంగారు పడ్డారట. కవిత పార్టీలోనే ఉంటే తమ పదవులకే ఎసరొస్తుందని భయపడ్డారట. అందుకే పార్టీలో కవిత ప్రాధాన్యతను తగ్గించే కుట్ర చేశారు. కేసీయార్ కు కవిత వ్యక్తిగతంగా రాసిన లేఖను ఈ నేతలే లీక్ చేసి కావాలనే రచ్చ రచ్చ చేశారట. దీంతో బి.ఆర్.ఎస్. లో ఏదో జరిగిపోతోన్నట్లు కేసీయార్ నే కవిత తప్పుపట్టినట్లు అందరూ అనుకునేలా ప్రచారం చేయడంలో ఈ నేతలు విజయవంతం అయ్యారనే చెప్పాలి. పార్టీలో తనకు వ్యతిరేకంగా కుట్రలు చేయడంతో పాటు తాను రాసిన లేఖను లీక్ చేసిన నేతలను ఇంకా క్షమిస్తే అందరూ నిజంగానే తాను తప్పు చేశాననిఅనుకునే ప్రమాదం ఉందనుకున్న కవిత ఆ కుట్రదారుల పేర్లు బయట పెట్టారు. అప్పుడు కూడా కేసీయార్ నిప్పులాంటి మనిషని.. డబ్బు వెనకాల పరుగులు పెట్టే రకం కాదని కవిత చెప్పారు. కాళేశ్వరం పై కాంగ్రెస్ చేస్తోన్న ఆరోపణలకు హరీష్ రావు, సంతోష్ లే కారకులని ఆమె ఆరోపించారు.ఈ పరిణామమే పార్టీలో మరో ఎపిసోడ్ కు దారి తీసింది. ఈ నేతలు పార్టీ అధినేతకు ఏం చెప్పారో తెలీదు ..అసలు ఆయన దృష్టికి ఏమన్నా తెచ్చారో లేదో కూడా తెలీదు..కానీ ఏ తప్పూ చేయని కవితపై సస్పెన్షన్ వేటు వేయించారు. అయితే కేసీయార్ లానే ఒక సారి కమిట్ అయితే తన మాట తానే వినే రకంకాదు కవిత. తాను తప్పు చేయలేదన్న సంగతి తనకు తెలుసు కాబట్టే తన పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా చేశారు.















## తెలంగాణా జాగృతితో దూసుకుపోయిన

# సాంస్కృతిక రాయబారి





పదవుల కోసం కవిత ఎన్నడూ వెంపర్లాడలేదు. పదవులే ఆమెను వచ్చి వరించాయి. అది కూడా ఊరికే కాదు. తెలంగాణ ఉద్యమంలోనూ..ఆ తర్వాత తెలంగాణా సాధనలోనూ..అధికారంలోకి వచ్చాక తెలంగాణా ప్రభుత్వంలోనూ కవిత కీలకపాత్రే పోషించారు. అమెరికాలో దర్జాగా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా అయిదంకెల జీతంతో ఉద్యోగం చేసుకుంటోన్న కవిత తెలంగాణా ఉద్యమం కోసం తన జాతిజనుల కోసం పోరాడేందుకోసం ఉద్యోగానికీ అమెరికాకీ గుడ్ బై చెప్పి తెలంగాణ వచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపిస్తోన్న తన తండ్రి కేసీయార్ కు నమ్మకమైన సైనికురాలిగా వ్యవహరించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనే తెలంగాణా భాషను తెలుగు సినిమాల్లో అవహేళన చేయడాన్ని నంది అవార్డుల ఫంక్షన్ సాక్షిగానే నిరసించారు కవిత. 2006 లో తెలంగాణ సంస్కృతి, సంప్రదయాలను ప్రమోట్ చేయడానికి తెలంగాణ జాగృతి సంస్థను ఏర్పాటు చేశారు. 2007లో జాగృతిని అధికారికంగా రిజిస్టర్ చేయించారు. జాగృతి తరపున లెక్కకు మించిన కార్యక్రమాలు భుజాలకెత్తుకుని విజయవంతంగా పూర్తి చేశారు. ఆమె చొరవతోనే బతుకమ్మ పండుగకు అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది. ఒకప్పుడు తెలంగాణకు పరిమితమైన



బతుకమ్మ పండుగ నేడు 30 కిపైగా దేశాల్లో ఆడుతున్నారంటే అది కవిత చూపిన చొరవే అని చెప్పక తప్పదు.

### రాజకీయంగా తనదైన ముద్ర వేసిన కవిత

### ప్రజాసమస్యలపై బలంగా గళమెత్తిన వనిత

కొట్లాడి సాధించుకున్న తెలంగాణాలో 2014లో నిజామాబాద్ లోక్ సభ నియోజక వర్గం నుండి గెలిచి ఎంపీగా పార్లమెంటులో అడుగు పెట్టారు. ఎంపీ అయిన నెల రోజులకే తెలంగాణాలో పసుపు రైతుల చిరకాల కోరికను కేంద్రం దృష్టికి తీసుకురావడమే కాదు ఎట్టి పరిస్థితుల్లోనూ నిజామాబాద్ లో పసుపు బోర్డుఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. ఈ మేరకు నాటి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశారు. ఆమె పోరాటం..చొరవ ఫలితంగా కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డును ప్రకటించింది. దాన్ని స్వాగతించిన కవిత ..కేవలం బోర్డుఏర్పాటు చేసి ఊరుకుంటే లాభం లేదని అన్నారు. పసుపుకు క్వింటాల్ కు 15వేల రూపాయల మద్దతు ధర ప్రకటించడంతో పాటు పసుపు దిగుమతులను నియంత్రిస్తేనే మన పసుపు రైతులకు న్యాయం జరుగుతుందని..అప్పుడే పసుపు బోర్డుకు సార్ధకత ఉంటుందని హితవు పలికారు. ఏ సమస్య అయినా ఏ అంశమైనా సరే పూర్తి అవగాహనతో మాట్లాడ్డం కవిత ప్రత్యేకత. ఇదే ఆమెను రాజకీయాల్లో విశిష్ఠ నాయకురాలిగా నిలబెట్టింది. రాజకీయంగా ఆమె ఎదుగుదల ఓర్వని పార్టీలు..నేతల కుట్రల కారణంగా ఆమెపై అక్రమంగా లిక్కర్ కేసు బనాయించినా ఆమె మొక్కవోని ధైర్యంతో దూసుకుపోయారు. అంత సంక్షోభంలోనూ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలంటూ జంతర్ మంతర్ మైదానంలో దీక్ష చేసిన ధీన వనిత మన కవిత.







# ఫ్యూచర్ ఏంటి? ఆలోచనలేంటి?



తండ్రి కేసీయార్ నుంచి నేర్చుకున్న జ్ఞానంతోనూ సంస్కారంతోనే అంటున్నారు కవిత. తన తండ్రితో తనకెలాంటి పేచీలు లేవని.. తన తండ్రి చుట్టూరా ఉన్న ఒకరకమైన కోటరీ నేతలే కేసీయార్ ను తప్పుదోవ పట్టించి ఆయనకు చెడ్డ పేరు తీసుకువస్తున్నారని అదే తనను బాధపెడుతోందని కవిత ఆవేదన వ్యక్తం చేవారు. తన తండ్రి తెలంగాణా ఎలా సాధించారో తాను ఆయన బిడ్డగా సామాజిక తెలంగాణా సాధిస్తానని కవిత ధీమా వ్యక్తం చేస్తున్నారు.



పార్టీ నుండి సస్పెండ్ చేసినా ఆమె తన ఆశయ సాధన దిశగా అడుగులు వేస్తూనే ఉన్నారు. బీసీలకు రాజకీయ అధికారం కల్పించడమే తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు కవిత. రానున్న రోజుల్లో తెలంగాణా సమాజంలోని బీసీ మేధావులు..దిగ్గజ బీసీ నేతలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఆ వెంటనే భారీ బహిరంగ సభకూడా నిర్వహించాలని భావిస్తున్నారు. బీసీలకు అధికారంలో వారి వాటా వారికి ఇవ్వడానికి రాజకీయ పార్టీలకు వచ్చిన ఇబ్బందేంటనేది కవిత ప్రశ్న. ఈ విషయంలో తమ తో భావసారూప్యత కలిగిన ప్రజాసంఘాలు.. రాజకీయ పార్టీలు మేధావులతో కలిసి భవిష్య ప్రణాళిక రూపొందిం చుకోవాలని కవిత నిర్ణయించుకున్నారు. తాను ఏం సాధించిన అది తన





అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405